W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
2-5-2025



## శ్రామికవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానే

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

- ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'
- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి
- కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం
- కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'
- సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు
- అరుణమయమైన కొత్తగూడెం పురవీధులు
- 283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా

06



## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పాయం

నియోజకవర్గస్థాయిలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో టాపర్గా నిలిచిన మాంటిస్సోరి శ్రీ సత్య భాస్కర హై స్కూల్ విద్యార్థిని బి సత్య అనీసిని ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినం దించారు. 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి టాపర్గా నిలవడంతో క్యాంప్ ఆఫీసు నందు ఎమ్మెల్యే సత్య అనీసిని ని ఘనంగా సన్మా నించారు. అలాగే 583 మార్కులు సాధించిన అంచుమల్ల సిరి ని, అలాగే 580 మార్కులు సాధించిన శ్రీ విజ్ఞాన్ హైస్కూలు విద్యార్థి మేడా భాను ను అభినందించారు.

08



## ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన క్రీడా వసతుల ఏర్పాటు

ప్రభుత్వరంగ విద్యా సంస్థలలో అవసరమైన క్రీడా వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివి. పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ కేంద్రం ను సందర్శించారు.

# ఎర్రజెండ ఎర్రజెండ ఎన్నియలో..

- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వాడవాడలా మేడే వేడుకలు
- కార్మిక దినోత్సవాన సంబురాలు
- వామపక్షాలు, కార్మికసంఘాలు, రాజకీయపక్షాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు



ఖమ్మం, మహా

జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా ఎర్రజెండాను ఎగురవేశారు. గురువారం కార్మికులు ఎర్రజెండాలతో ర్యాలీలు తీశారు. మేడే స్ఫూర్తితో కార్మికుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు.



FOLLOW: @ANNTELUGU
2-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం

## మే డే వేడుకల్లో ఎమ్మెల్యే పాయం








**మణుగూరు, మహా:** మణుగూరు కేంద్రంలో మే డే సందర్భంగా మణుగూరు కాలరీస్ కోల్ లారిలోడింగ్ అన్ లోడింగ్ వర్కర్ యూనియన్ ఐ ఎన్ టి యు వారి ఆహ్వానం మేరకు రాజీవ్ గాంధీ భవన్ బొగ్గు ముఠా కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.మే డే సందర్భంగా మేడే జెండాను పినపాక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అని చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారన్నారు. అని ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి అని ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటం చేసి చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. 24 గంటలలో 8 గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్న హక్కులని అన్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు అని తెలియజేశారు కార్మికుల పట్ల కార్మికుల శ్రేయస్సు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం బొగ్గు ముఠా కార్మికులు పలు సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తేడా తగు అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం 14 టైర్స్ లారి యూనియన్ కార్యాలయంలో యూనియన్ సభ్యులకు స్వీట్స్ తినిపించి కార్మిక దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు .ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , బొగ్గు ముఠా అధ్యక్షులు రాంబాబు గారు, 14 టైర్ లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు,అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, బొగ్గు ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## మే డే స్ఫూర్తితో అఖిలభారత సమ్మెను విజయవంతం చేయాలి

**మణుగూరు,మహా :** హక్కుల సాధన కోసం తుపాకి గుళ్ళకు ఎదిరేగిన కార్మికులు, ఉరికంబాలెక్కిన నాయకులు. నేడు సాధించుకున్న రక్షణ కోసం మే 20న మరోసారి సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు పిలుపునిచ్చారు.గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా 14 గ్రామపంచాయతీలలో మున్సిపాలిటీ లలో



సిపిఎం ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ వివిధ పని ప్రదేశాలలో సింగరేణి కాలర్స్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు సమితి సింగారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు,,అశోక్ నగర్, సంతోష్ నగర్, లంక మల్లారం, ముత్యాలమ్మ నగర్, హమాలి కార్మికులు, మణుగూరు, సాంబాయి గూడెం, పగిడేరు, శాంతినగర్, గొల్ల కొత్తూరు, తిర్లాపురం ,మున్సిపాలిటీ కార్మికులు మరియు వివిధ ప్రాంతాలు ప్రజలు ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత

**ఖమ్మం - మహా:** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులను స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ అభినందించారు.




విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు దిక్సూచి పాత్ర పోషించారని అన్నారు. పదవ తరగతి పరీక్షలలో మొత్తం 54 మంది హాజరు కాగా 51 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించారని, ముగ్గురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకొని మార్గనిర్దేశనం చేయడంతో వందశాతం ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు.

## మేడే స్ఫూర్తితో ఐక్యంగా పోరాటం చేయాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకెనపల్లి వెంకటేశ్వర్లు

**ఖమ్మం - మహా:** 139వ మేడే సందర్భంగా ఖమ్మం నగరంలోని యూపీహెచ్ కాలనీ కైకుండేగూడెం పారిశ్రామిక ప్రాంతంలో 6 కేంద్రాల్లో జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. అనంతరం కార్మికులు ర్యాలీగా




ఎన్టీఆర్ సర్కిల్‌కి చేరుకొని టీయూసీఐ జెండాను నగర కార్యదర్శి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకెనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మేడే రోజుకు చిహ్నమైన ఎరుపు జెండా కార్మికుల త్యాగాల స్మరణ అని పేర్కొన్నారు. చికాగోలో 8 గంటల పని హక్కు కోసం కార్మికులు పోరాడిన చరిత్రను ఆయన గుర్తు చేశారు. అంతకుముందు మేడే జెండా ఆవిష్కరణ అనంతరం బైపాస్ రోడ్డులో కార్మిక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు బొమ్మకంటి రమేష్, జలగం రమేష్, కోటేష్, వెంగళరావు, రామకృష్ణ, వెంకన్న, వీరయ్య, నాచపోయిన శ్రీను, కృష్ణ, పావురాల ఐలయ్య, సంగయ్య, సిల్వరాజు, దాసు, భానోత్ రవి, భానోత్ రమేష్, తిరుపయ్య, బజారు పాల్గొన్నారు.

## వాడవాడలా ఎగిరిన ఎర్రజెండా

**చర్ల, మహా:** మేడే సందర్భంగా చర్ల మండలంలోని వాడవాడలా ఎర్రజెండాను ఎగురవేశారు. సీపీఐ గ్రామ శాఖలలో ,కార్మిక అడ్డాలల చర్ల మండల కేంద్రంలో సిపిఐ ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాలు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, హమారీ వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్,సీపీఐ, ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. మొదటగా సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ ఎగరవేశారు అనంతరం ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి గుంజి మాల్యాద్రి ఏఐటియుసి పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం చర్ల బస్టాండ్ సిపిఐ మండల కార్యదర్శి నూక పోతయ్య, అంబేద్కర్ సెంటర్లో పింగళి రాము,సూపర్ బజార్ సెంటర్లో సాయిల తిరుపతిరావు ఎగరవేశారు.అనంతరం. మెయిన్ సెంటర్లో రవి ఏక య్య , తిప్పాపురంలోనూప మోతిర్, పెద్ద మిసిలేరులో పాలవంచ రామారావు ఎగరవేశారు. నాయక కొత్తూరు, బెస్త కొత్తూరులో. పాలెం సత్యనారాయణ. మునిగిల రామారావు,తేగడలో కోడి రెక్కల రాజారావు,వాసం నాగేశ్వరావు ఎగరవేశారు. కుదునూరులో కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, కలివేరులు నాని పెల్లి భద్రం, మల్లం నాగేశ్వరరావు, ఉప్పులూరు రాంబాబు లు ఎగరవేశారు.



FOLLOW: @ANNTELUGU
2-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పాయం




**మణుగూరు, మహా**

నియోజకవర్గస్థాయిలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో టాపర్గా నిలిచిన మాంటిస్సోరి శ్రీ సత్య భాస్కర హై స్కూల్ విద్యార్థిని బి సత్య అనీసిని ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి టాపర్గా నిలవడంతో క్యాంప్ ఆఫీసు నందు ఎమ్మెల్యే సత్య అనీసిని ని ఘనంగా సన్మానించారు. అలాగే 583 మార్కులు సాధించిన అంచుమల్ల సిరి ని, అలాగే 580 మార్కులు సాధించిన శ్రీ విజ్ఞాన్ హైస్కూలు విద్యార్థి మేడా భాను ను అభినందించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ఉపాధ్యాయులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**ఖమ్మం, మే 1 , మహా:** ఖమ్మం నగర భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మేడే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. పత్తి మార్కెట్ ప్రాంగణంలో బీఆర్టీయూ దడ్వాయి సంఘం ఆధ్వర్యంలో, శ్రీ శ్రీ సర్కిల్ నందు ఆటో కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, గుండాల కృష్ణ, కూరాకుల నాగభూషణం, బిరెడ్డి నాగచంద్రారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాత మార్కెట్ వద్ద మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ జెండాను ఆవిష్కరించగా, శ్రీ శ్రీ సర్కిల్ వద్ద బిరెడ్డి నాగచంద్రారెడ్డి జెండా ఎగురవేశారు. బిరెడ్డి నాగచంద్ర రెడ్డి , ఎర్ర అప్పారావు, జ్యోతి రెడ్డి, వల్లరాజు, రాంమోహన్, వీరభద్రం, ఉపేందర్, రాజేష్, డోన్ వాన్ రవి, శ్రీశైలం, నరసింహారావు, పాపారావు, రఘు, వెంకట్, లక్ష్మీనారాయణ, మోటే కుమార్, నూకల వెంకటరమణ, సఖీన, సత్తార్ మియా, పత్తిపాక రమేష్, దండగుల రాంబాబు, రామ్మోహన్, శ్రీనివాస్, అబ్బాస్, సురేష్, వీరేందర్, అశోక్, ప్రసాద్, వీరభద్రం, వెంకన్న, కోటి, సత్యనారాయణరెడ్డి, మధు, రవి, వెంకన్న, నరేష్, సతీష్, నాగరాజు, ప్రకాష్, వెంకటేశ్వర్లు, కిషోర్, శ్రీను, సాయి, భరత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**మణుగూరు,మహా:** మణుగూరు మండలం పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే 139 వ ఉత్సవాలు గ్రామ గ్రామాన ,బస్తీలలో ,వాడలలో పెద్ద ఎత్తున జెండా పండుగను నిర్వహించారు. గురువారం బొగ్గు ముఠా కార్యాలయం దగ్గర జరిగిన సమావేశంలో జెండా ఆవిష్కరించన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ .. కార్మికులను వెట్టి చాకిరీ చేయిస్తూ 18 గంటల పని విధానం అమలు చేసేవారని ,కార్మికుల శ్రమను దోచుకుంటూ బానిసత్వంగా మార్చేవారని ,కనీసం తమ భార్య పిల్లల్ని చూసుకునే భాగ్యం కూడా లేకుండా చేసేవారని ,ఈ విధానాలను నిరసిస్తూ కార్మికులు ఐక్యంగా అమెరికాలోని చికాగో నగరంలో పెద్దఎత్తున ఆందోళన చేశారన్నారు.

## సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**ముదిగొండ మే 1 మహా:** మండలంలోని గోకినేపల్లి, కమలాపురం, అయ్యగారిపల్లి ముదిగొండ,అమ్మపేట, వెంకటాపురం, బాణాపురం తదితర గ్రామాల్లో ప్రపంచ కార్మికుల 139వ మేడే దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించి,గద్దెలు,అమరవీరుల స్థూపాల వద్ద జెండాలు ఆవిష్కరణలు చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, సిఐటియు మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్, పార్టీ మండల నాయకులు మరికంటి వెంకన్న,మంకెన దామోదర్,మేడా నారాయణ,సీనియర్ నాయకులు పయ్యావుల పుల్లయ్య,కృష్ణసాగరపు సత్యం,కమలాపురం దితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మే డే కార్యక్రమాలు




**ఎర్రుపాలెం, మహా:** మండల పరిధి లోని ములుగు మాడు, మీనవోలు, ఎరుపాలెం, రేమిడిచర్ల, రామాపురం, భీమవరం, వివిధ గ్రామాలలో సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమాలను నిర్వహించారు. ములుగుమాడు గ్రామంలో రైస్ మిల్లు కార్మికులు మే డే సందర్భంగా అమరవీరుల నూతన స్థూపాన్ని ఏర్పాటు చేసి జెండాను ఆవిష్కరించి మేడే వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారానికి 70 గంటల నుండి 90 గంటల పని విధానాన్ని అమలు పరచాలనే ఉద్దేశంతో కార్మిక చట్టాలలో మార్పు చేయాలని చూస్తున్నారని నేడు ఆధునిక యంత్రాల వలన తక్కువ పనితో ఎక్కువ ఉత్పత్తి జరుగుతున్న తరుణంలో ఎనిమిది గంటల పని విధానాన్ని ఏడు గంటలకు ఆరు రోజుల పనిని ఐదు రోజులకు కుదించాలని దివ్వెల వీరయ్య, ప్రభాకర్ రావు అన్నారు.

FOLLOW: @ANNTELUGU
2-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పదో తరగతి ఫలితాల్లో జవహర్ ప్రభంజనం

## ఫస్ట్ ర్యాంకు సాధించిన సాయి సంతోష్.. సన్మానించిన ఎమ్మెల్యే

**అశ్వారావుపేట, మే 1, మహా:** పట్టణంలోని జవహర్ విద్యాలయం పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనాన్ని సృష్టించింది. ఈ విద్యా సంవత్సరం పరీక్షలకు హాజరైన 51 మంది విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు నమోదు చేశారు. ఇందులో 38 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులతో మెరిశారు. విద్యార్థి పి. సాయి సంతోష్ 580 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానాన్ని అందుకున్నాడు. విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక శాసనసభ్యుడు జారే ఆదినారాయణ ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చూపిన పట్టుదల, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమైనది. జవహర్ విద్యాలయం మరోసారి తన నాణ్యతను చాటుకుంది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలకు చేరుకోవాలి అని ఆకాంక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగంటి ప్రవీణ్, మైథిలి మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రమించి విజయం సాధించారని, ఈ ఫలితాలన్నీ కలిసికట్టుగా పనిచేసిన ఫలితమన్నారు.



# హత్య కేసులో ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు

**భద్రాద్రి కొత్తగూడెం, మే 1 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామంలో 2020 ఫిబ్రవరి నెలలో జరిగిన హత్య కేసులో ఐదుగురు నిందితులకు యావజీవ కారాగార శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఈ రోజు తీర్పును వెలువరించింది. ఈ కేసులో ప్రధాన ముద్దాయిలు అయిన సోందే ముద్ద రాజు, సొందే రవి, మరియు మృతుడు కారం రామకృష్ణ మధ్య భూవివాద నేపథ్యంలో సోందే ముదిరాజు మరియు సోందే రవిలు మరొక ఐదుగురు నిందితులతో కలిసి కారం రామకృష్ణను చంపడానికి కుట్ర పన్ని, 2020 ఫిబ్రవరి 10 న రాత్రి సమయంలో కారం రామకృష్ణ తన ఇంట్లో భార్య పిల్లలతో నిద్రిస్తుండగా,



కత్తులు, కర్రలతో వెళ్లి కారం రామకృష్ణను హత్య చేసి అడ్డు వెళ్లిన భార్యను తీవ్రంగా గాయపరచారు. మొత్తం 08 మంది నిందితులపై హత్యా నేరం మోపగా, విచారణ సమయంలో ఇద్దరు ముద్దాయిలు మరణించగా ఒక ముద్దాయిని నిర్దోషిగా విడుదల చేసారు. మిగిలిన ఐదుగురు ప్రధాన నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు జరిమానా విధిస్తూ ఈ రోజు తీర్పును వెలువరించారు. తీర్పు అనంతరం జిల్లా జడ్జి ఉత్తర్వుల మేరకు నిందితులను దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకొని ఖమ్మం జిల్లా జైలుకు తరలించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన విచారణ అధికారి అయిన ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అయిన రాధా కృష్ణ, పీవిడి లక్ష్మి మరియు నోడల్ ఆఫీసర్ ఎస్సై ప్రవీణ్, లైజన్ ఆఫీసర్ వీరబాబు మరియు దుమ్ముగూడెం కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ తిరుపతిని ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## మాజీ సర్పంచ్ మోహన్‌ను సన్మానించిన నేస్తం టీమ్

**కూసుమంచి, మే 1, మహా:** కూసుమంచి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నా మోహన్ ను నేస్తం వెల్ఫేర్ సోసైటీ టీమ్ ఘనంగా సన్మానించింది. గురువారం తన పుట్టిన రోజు ను పురస్కరించుకుని కూసుమంచి గ్రామంలోని తన నివాసానికి వెళ్లిన నేస్తం టీమ్ సభ్యులు



ఘనంగా సన్మానించారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేస్తం వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు చిలకల నాగార్జున మాట్లాడుతూ కూసుమంచి గ్రామపంచాయతీకి సర్పంచ్ గా పనిచేసిన సమయంలో అద్భుతంగా డెవలప్ చేసి ప్రజల మన్ననలను పొందారని అన్నారు. కూసుమంచి శివాలయం చైర్మన్ గా పని చేస్తూ శివాలయాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే తత్వం మోహన్ ది అని ఆయన ఇలాంటి మరిన్ని పుట్టిన రోజు వేడుకలను చేసుకోవాలని, సుఖసంతోషాలతో అయూరారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేస్తం వెల్ఫేర్ సోసైటీ గౌరవ సభ్యులు పెంద్ర అంజయ్య, కరాటే శివ, గోపి మదు తదితరులు పాల్గొన్నారు.

## చాతకొండ 6 వ బెటాలియన్ క్యాంపును సందర్శించిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, మే 1 (మహా):** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ )



100 మంది సభ్యులతో కూడిన బృందంతో ముచ్చటించారు . ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను మరియు వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు (సి ఎస్ ఇ బి ) యంత్రాలు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ మరియు బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

## రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మే 1 (మహా):** రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యాప్తంగా పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలు మరియు మే కార్యాచరణ పై జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా అధికారులు,తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపిఎంలు, పంచాయతీ సెక్రటరీ లు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ






సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భూగర్భ జలాల అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు, రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం మరియు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో బోరు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతుల జాబితాను తయారు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి,సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అనసూయ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు శాపంగా మోడీ సర్కార్




**కూసుమంచి, మే 1, మహా:** కార్మిక వర్గానికి కట్టు బానిసత్వనికి గురిచేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బిజెపి సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాన్ని తీవ్రతరం చేయాలని బారత కార్మిక సంఘాల ఇఫ్టూ, సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ లు 139వ,మేడేని ఘనంగా నిర్వహించారు. అనంతరం మూడు సెంటర్లలో కార్మిక జేండా ను గ్రామపంచాతి వర్కర్స్ యూనియన్ నాయకులు కొక్కిరేణి వెంకన్న, ఇఫ్టూ కూసుమంచి మండల కార్యదర్శి గోపె రవి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జేండాను పార్టీ సీనియర్ నాయకుడు మాతంగి రామస్వామి ఎగురవేశారు. ఈసందర్భంగా కాంపాటి మధు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, జిల్లా నాయకులు కలకొండ సురేష్, డివిజన్ నాయకులు మాతంగి రామస్వామి, చేరుకుపల్లి వీరయ్య లు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం దేశభక్తి, స్వదేశీ, జాతీయత, మేక్ ఇన్ ఇండియా, అచ్చే దిన్, వికసిత్ భారత్ వంటి నినాదాలతో ప్రభుత్వరంగం సహా సహజ వనరులను, దేశ సంపదను కారుచౌకగా స్వదేశి, విదేశి కార్పొరేట్ సంస్థలకు మోడీ కారుచౌకగా కట్టబెడుతూ ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బిజెపి అధికారంలోకి వచ్చినంక ఫాసిస్టు పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పోకల వెంకన్న,గోపయ్య, మల్లెపైన అశోక్ రాంబాబు నరేష్ గోపయ్య సత్యం కే నాగేశ్వరావు ఎం రమేష్ సురేష్,నాగన్న,లింగ,వీరనాగులు ,దాట్ల నాగేశ్వరరావు, బత్తుల ఉప్పయ్య,దోమల వెంకన్న, బత్తుల రాంబాబు, రమేష్, పోటు లక్ష్మయ్య,నోముల రంగారావు,పడిశాల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి: గుండేపంగు మల్లేష్



**కూసుమంచి, మే 1, మహా:** 139 వ మేడే సందర్భంగా.. గురువారం కూసుమంచి మండల పరిధిలోని, గైగోళ్ళపల్లి, లాల్ సింగ్ తండా, తుమ్మల తండా గ్రామాలలో సీపీఐ, ఏఐటీయూసీ మండల శాఖల ఆధ్వర్యంలో, మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.. తొలుత మూడు గ్రామాలలో సీపీఐ, ఏఐటియుసి నాయకులు ఎర్రజెండాలను ఎగురవేసి, గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భూక్యా నరసింహ మాట్లాడుతూ... భారతదేశంలో 1920 వ సంవత్సరంలో పార్టీ ఆవిర్భావానికి ముందే కార్మిక వర్గ హక్కుల కోసం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక చారిత్రాత్మక పోరాటాలను ఏఐటీయూసీ నిర్వహించిందని అన్నారు. అనంతరం ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గుండేపంగు మల్లేష్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరిస్తుందని ఆరోపించారు. వెంటనే నాలుగు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, శాఖా కార్యదర్శి తేలు పిచ్చయ్య, నాయకులు పాండు రంగా చారి, అల్లి వెంకటేశ్వర్లు, తురక వీరయ్య, అల్లి లింగయ్య, పెద్ద లింగయ్య, అంజయ్య, జిల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలకు పునరంకితం కండి



**ఖమ్మం - మహా:** 139వ మేడే స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు పునరంకితం కావాలని సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. అనన్య త్యాగాలు, పోరాటాలు, బలిదానాలతో అనేక హక్కులు సాధించుకున్నామని ప్రతి హక్కు వెనక పోరాటం దాగి ఉందని ఆయన తెలిపారు. 139వ మేడేను పురస్కరించుకుని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్ర్యం తర్వాత కార్మికుల పక్షాన నిలబడి పోరాడింది సిపిఐ, ఏఐటియుసి మాత్రమేనన్నారు. ప్రస్తుత పాలకులు సంపన్న వర్గాల సేవలో తరిస్తున్నారని పేదలను పూర్తిగా -విస్మరించారని ఆయన ఆరోపించారు. పేదలు మరింత పేదలవుతున్నారని సంపద కొంత మంది చేతుల్లో పోగుబడుతుందని ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కార్మిక హక్కుల సాధన -ఎర్ర జెండాతోనే సాధ్యమవుతుందని ఎర్ర జెండా నేతృత్వంలో జరిగే పోరాటాలకు దన్నుగా నిలవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లైమెంట్, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..?









**సత్తుపల్లి, ఏప్రిల్ 30,మహా:** "ఇల్లు లేని పేదవాడికి ఓ గూడు కల్పించాలి" అన్నదే ఇందిరమ్మ సంకల్పం. అదే మార్గంలో కాంగ్రెస్ పార్టీ తరతరాలుగా పేదల ఆశయాలకు చీకటిలో వెలుగై నిలిచింది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలు, డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కార్యచరణల్లో విరజిమ్మిన పేదల సంక్షేమం, ఇల్లు లేని వారికి నివాస హక్కు కల్పించాలన్న విజ్ఞత%ా% ఇవే కాంగ్రెస్ పాలనకు అసలు పునాది. ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై అదే ఆశతో లబ్ధిదారులు చూస్తున్నారు. కానీ ఇప్పుడు గ్రామాల్లో చూస్తున్న దృశ్యం చూసి ప్రజలు ఓ విధంగా వేదనతో, విమర్శతో, అసహనంతో అడుగుతున్నారు దేనా ఇందిరమ్మ రాజ్యం..?

## ఇందిరమ్మ కమిటీలు లేక 'ఇష్టమే ఇల్లు' సంస్కరణ..?

సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పినప్పటికీ, జోగులో ఈ ఆదేశాలు విఫలమవుతున్నాయి. ఇందిరమ్మ హౌసింగ్ కమిటీలు కేవలం పేరుకు మిగిలి, వాస్తవానికి ఇండ్ల కేటాయింపులు స్థానిక నేతల 'ఇష్టారాజ్యంగా' మారాయి. అర్హత ఉన్నవారికి కాదని, సొంత ఇల్లు, భూములు ఉన్నవారికి కేటాయింపులు జరగడం చూసి ప్రజలు ఆశ్చర్యంతో, ఆవేదనతో ఒక్క మాట అంటున్నారు "మాకేం పాపం చేశాం..? మా బతుకులో తలదాచుకునే చోటు కావడమే నేరమా..?"

## ఇంటి ఆశలపై రాజకీయ ప్రభావం

చిన్నకోరుకొండి, లక్ష్మీపురం గ్రామాల్లో పేదల వాస్తవికత కన్నా రాజకీయ అనుబంధాలకే ప్రాధాన్యం ఇవ్వడం భయంకరమైన అన్యాయాన్ని జనాలపై మోపుతోంది. మూడు కుటుంబాలు ఒక్క చిన్న గదిలో ఉండాల్సిన స్థితి. గత వర్షాల్లో గోడలు కూలిన కుటుంబాలు ఇంకా పాతశాలల్లో తలదాచుకుంటుండగా, ప్రభుత్వ కాపాడే చేయి అందడం లేదు. ఒకవైపు చిన్నపిల్లలతో తడిసి ముద్దవుతున్న తల్లులు మరోవైపు ఎంపికల పట్ల అపార్థం, అర్థం లేని సమీక్షలు. ఈ బహుళ వాస్తవాలు ఒకటే నినాదాన్ని ప్రతిధ్వనింప జేస్తున్నాయి "ఇది నిజంగా ఇందిరమ్మ రాజ్యమా..?" ఇప్పుడు ఈ పరిస్థితిలో అధికార, రాజకీయ వ్యవస్థలు ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోవాలి. నిజమైన లబ్ధిదారులను గుర్తించాల్సిన బాధ్యతను ప్రజలే గుర్తుచేస్తున్నారు. "నిజమైన పేదవాళ్లను కాదని, ఓట్ల కోసం, మిత్రత కోసం ఇండ్లు ఇచ్చేవారికి ప్రజలు మౌనంగా ఉండరని" హెచ్చరిస్తున్నారు. స్థానికంగా ఎంపీ, ఎమ్మెల్యేలు, మంత్రులుఎవరైనా సరే గ్రామస్థాయిలో తిరిగి వచ్చి మానవీయంగా పరిశీలించకపోతే, ఇది నిస్పృహను కాదు భవిష్యత్తులో కాంగ్రెస్ నైతికతను ప్రశ్నించే పరిస్థితిని కలిగించనుంది.

## ఇది పాపానికి పాలపిరుగు

ఇంకా మండలంలోని గ్రామాల్లో అధికారుల 'తూతూ మంత్రం' సర్వే పేరుతో రెండు అడుగులు వేసి మళ్ళీ తిరిగి వెళ్లిపోవడం చూస్తుంటే, ప్రజలు తమ బాధను ఎక్కడకు చెప్పాలో అర్థం కావడం లేదు. ఇది కేవలం ఇంటి కోరిక కాదు ఇది జీవన పోరాటం. ఇది ఓ స్థలం కావాలని కోరే విన్నపం కాదు ఇది ఓ సమాజానికి చెందిన స్థానాన్ని రుజువు చేయాలన్న ఆవేదన.

## మౌనంగా మారిన న్యాయం

ఇందిరమ్మ మోడల్ హౌస్ శంకుస్థాపన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి "ఎవరైతే అర్హులు, వారికే ఇల్లు" అని శాసించిన మాటలు ఇప్పుడు కేవలం సభల సర్వసాధారణపు సంభాషణగా మిగిలాయి. వాస్తవానికి, అర్హులైన ప్రజలు పటిష్టమైన నిబంధనల మధ్య కూడా వడపోతకు లోనవుతుండగా, ఇష్టారాజ్యంగా ఎంపికైన వారికే తక్షణ మంజూరులు జరుగుతున్నాయి. ఇది కేవలం పాలనా వైఫల్యం కాదు ఇది పాలనా నైతికతకు చెరిగిన మచ్చ.

# చిందిన నెత్తుటి చుక్కల సాక్షిగా హక్కులు సాధించుకోవాలి



**మహా భద్రాచలం:** చిందిన నెత్తుటి చుక్కల సాక్షిగా శ్రామిక హక్కులు సాధించుకోవాలని, కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం నల్లచట్టాలను భేషరతుగా వెనక్కు తీసుకోవాలని, శ్రామికవర్గానికి ఏకైక అండ ఎర్రజెండా మాత్రమే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. మే డేని పురస్కరించుకుని గురువారం భద్రాచలంలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఆయా కేంద్రాల్లోని సిపిఐ, ఏఐటియూసి జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ,కార్మికుల తమ హక్కులు సాధించుకునేందుకు చికాగోలో మే 1వ తేదిన చేసిన భారీ ర్యాలీలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఆ నాడు చిందిన నెత్తుటి ధారలలో తడిసిన ఎర్ర గుడ్డలే ఈ ఎర్ర జెండా అని అన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని చెప్పారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసి నాలుగు నల్లచట్టాలను తెచ్చిందని, వాటిని వెనక్కు తీసుకోవాలని అన్నారు. కార్మికులు, కర్షకులకు, అన్ని వర్గాల ప్రజలకు ఎర్రజెండానే అండ అని ఆ జెండా ద్వారానే ప్రజా స్వామ్యం పరిడమిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కన్వీనర్ మారెడ్డి శివాజీ, ఏఐటియూసి కన్వీనర్ కంబంమెట్టు శ్రీనివాస్, మహిళా సమాఖ్య కన్వీనర్ బేరు వరలక్ష్మీ, ఎస్వీఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, కరెడ్ల సురేష్ నాయుడు, త్రిమూర్తులు, మహేష్, కొండబాబు, కిలిమి ఎల్లారెడ్డి, కుమారి, వెంకటమ్మ, వెంకన్నతో పాటు కారు, ఆటో స్టాండ్ కార్మికులు, ఏరియా ఆస్పత్రి శానిటేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని హత్య చేసిన మావోలు

**మహా భద్రాచలం:** చతిస్గడ్,జార?ండ్ సరిహద్దులోని బలరాం పూర్‌లో దుర్ఘటన చోటుచేసుకుంది. జార?ండ్ రాష్ట్రం మహు వాడనార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓర్సపద్ గ్రామంలో రహదారి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఒక గుమస్తాను మావోయిస్టులు హత్య చేసి జేసీబీ ని తగలబెట్టారు. మున్ని హత్య తర్వాత మళ్ళీ మావోలు హత్యలకు పాల్పడటంతో ఆప్రాంత ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన పై జార?ండ్ లోని బలరాంపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మెజిస్ట్రేట్ రవికుమార్



**భద్రాద్రి కొత్తగూడెం మే 1 (మహా):** కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బి. రవికుమార్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మెజిస్ట్రేట్ రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మణుగూరులో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం



**మణుగూరు, మహా:** మే డే సందర్భంగా మణుగూరు కోర్టు ప్రాంగణంలో గురువారం లీగల్ అవేర్నెస్ పోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సూరి రెడ్డి హాజరయ్యారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి వారు పడుతున్న శ్రమని కొనియాడారు. వారు సాధించుకున్నటువంటి హక్కులు వారికున్నటువంటి హక్కులు చట్టపరంగా వాళ్ళకి రావాల్సిన బెనిఫిట్స్ కార్మిక చట్టాల గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో మణుగూరు బార్ ప్రెసిడెంట్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, లీగల్ ఎయిట్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు,లీగల్ అండ్ మెంబర్స్ పోశం భాస్కంరావు, పద్మావతి, న్యాయవాదులు కందిమల్ల నరసింహారావు,చిర్రా రవికుమార్, చిర్రా సరస్వతి, అన్వేష్, రమేష్, రాము, వాసవి పాల్గొన్నారు.



# శ్రామికవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానే

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

- ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'
- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి
- కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం
- కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'
- సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు
- అరుణమయమైన కొత్తగూడెం పురవీధులు
- 283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా

**భద్రాద్రి కొత్తగూడెం, మే 1 (మహా ):** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలలో కూనంనేని మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కులగణన బీసీల ఆశల దీపం

**ఖమ్మం, మే 1, మహా:** దేశవ్యాప్తంగా కులగణన చర్చ సాగుతున్న తరుణంలో, బీజేపీ ఖమ్మం జిల్లా నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కులగణన అనేది సామాజిక న్యాయానికి బీజం వేయగలిగే చారిత్రక ప్రక్రియ అని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఖమ్మం జడ్పీ కార్యాలయంలో బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బీసీ వర్గాల సంక్షేమానికి మోదీ తీసుకుంటున్న చొరవను కొనియాడారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, "బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఇది బడుగు, బలహీన వర్గాలకి న్యాయం జరిగే దిశగా ఒక కీలక అడుగు. బీసీల శాస్త్రీయ గణాంకాలు లేకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాల అమలులో వారికి నష్టమవుతోంది. కులగణన వచ్చి, ఈ లోటు తొలగిపోతుంది," అని పేర్కొన్నారు. కులగణనను తమ ఘనతగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, కానీ వారే గత యూపీఏ పాలనలో దీన్ని ఎందుకు చేపట్టలేకపోయారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. "కేవలం ఓట్లు దక్కించుకోవడానికే ముస్లింలను బీసీలుగా చేర్చే కుట్రలకు కాంగ్రెస్ పాల్పడుతోంది. బీసీల హక్కుల కోసం నిజంగా పోరాడేది బీజేపీ మాత్రమే," అని విమర్శించారు.

## నినాదాలతో మార్మోగిన వేదిక

**ఈ కార్యక్రమంలో "మోడీ జిందాబాద్", "కులగణన వర్ధిల్లాలి", "బీసీలకు న్యాయం జరగాలి" వంటి నినాదాలతో వేదిక మార్మోగింది. నేతలు మోదీ పాలనను ప్రశంసిస్తూ, బీజేపీనే బీసీల కోసం పనిచేస్తున్న పార్టీ అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ.రమేష్, శీలం పాపారావు, జ్వాల నరసింహారావు, అల్లిక అంజయ్య, శ్యాం రాథోడ్, మందడపు సరస్వతి, రుద్ర ప్రదీప్, పమ్మి అనిత, రీగన ప్రతాప్, వీరెల్లి రాజేష్ గౌడ్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.**

# ఘనంగా మేడే వేడుకలు

**నేలకొండపల్లి, మే 1 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఐ ఎన్ టి సి నాయకులు మామిడి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వంగవీటి నాగేశ్వరావు కడియాల నరేష్ బాబు రెడ్డి అంజనీ తదితరులు పాల్గొన్నారు సీఐటీయు, ఏఐటీయూసీ, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ప్రజాపంథా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జెండాలను ఎగురవేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగేశ్వరరావు, వున్నం బ్రహ్మయ్య, నెల్లూరి లీలాప్రసాద్, వెంకటేష్, బాబు, రాజు, ఎల్లయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు. మంగాపురంతండా లో మండల సీపీఐ సహాయ కార్యదర్శి పాల్తీయ శ్రీనివాసరావు ఆధ్వర్యం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.



# మేడే స్ఫూర్తిగా ఉద్యమించాలి: రాజశేఖర్



**మహా-కూసుమంచి:** హక్కుల సాధన కోసం మేడే స్ఫూర్తిగా ప్రతి ఒక్క కార్మికుడు ఉద్యమించాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో మేడే సందర్భంగా ఆయన ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి కార్మిక సంఘాల పైన కార్మికుల పైన అనేక దాడులు జరుగుతున్నాయని, కార్మిక హక్కులను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కుతదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ప్రభుత్వ సంస్థలకు కార్పొరేట్ శక్తులకు అమ్మిబెడుతున్నాడని ఆరోపించారు .ఇలానే దేశంలో కార్మిక కర్షక లపై వారి హక్కులపై మోడీ సర్కార్ రోజు రోజుకు దాడులు చేస్తూ, వారి హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో కార్మిక హక్కుల కోసం ప్రతి ఒక్క కార్మికుడు, ప్రతి ఒక్క పౌరుడు మేడే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మించాలని దాని ద్వారా కార్మిక హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మంతరావు, ఎడవెల్లి రమణారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, మూడు గన్య నాయక్, వివిధ గ్రామాల కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట ,మే1 - మహా :** స్థానిక మండలంలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా క్రీడలను అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం ప్రారంభించారు. పి.ఎం.శ్రీ పథకం ద్వారా ఎంపిక కాబడిన జడ్పీ పాఠశాలలో ఉచితంగా వివిద శిక్షణ లు అందజేస్తున్నారని ,వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా యువజన ,క్రీడలు విభాగం వారి ఆద్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో టేబుల్ టెన్నిస్ , వాలిబాల్ ఆటలను ఉచితంగా శిక్షణ అందజేస్తారని తెలిపారు.భద్రాద్రి మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచితంగా కరాటే (మార్షల్ ఆర్ట్స్ ) శిక్షణ అందజేస్తున్నట్లు పాఠశాల పి.డి. మల్లేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉత్తమ కరాటే మాష్టర్ అవార్డు గ్రహీత ,రాష్ట్ర సీనియర్ కరాటే మాష్టర్ శేఖర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 4 వ తేది నుండి జూన్ 4 వ తేది వరకు నెల రోజుల పాటు శిక్షణ అందిస్తరని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు సంప్రదించాలని ,శిక్షణ అనంతరం సర్టిఫికేట్ లు కూడా ఇస్తారని తెలిపారు.

# కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

**భద్రాద్రి కొత్తగూడెం, మే , మహా:** కార్మికులు తన చెమట చుక్కలను చిందించి వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే రోజే కార్మిక దినోత్సవం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ తెలిపారు. గురువారం కన్స్ట్రక్షన్ అండ్ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మీటింగ్ హాల్, మార్కెట్ ఏరియా కొత్తగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, అసంఘటిత రంగ కార్మికులకు కార్మిక చట్టాల పైన అవగాహన అవసరమని తెలిపారు. దేశం బాగుపడాలంటే కార్మికుల శ్రమే కీలకం అని అన్నారు. చిన్నారులను పనిలో పెట్టుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షుడు గాజుల రామచందర్, గౌరవ అధ్యక్షులు గోవింద చారి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆంజనేయులు బర్తడే వేడుకలు

**నేలకొండపల్లి, మే 1 మహా:** పాలేరు డివిజన్ సీనియర్ పాత్రికేయులు గొలుసు ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య, ఎస్. నరసింహారావు, గంజికుంట్ల వెంకన్న, మల్లేల ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్, ఎస్.అరుణకుమార్, రామచంద్రరావు, వివిధ పార్టీల కులు బచ్చలకూరి నాగరాజు. నున్నా ఉదయ్, సత్తార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని పెన్ డౌన్ చేపట్టిన ఇజియస్



**దమ్మపేట ,మే1 మహా :** గత మూడు నెలలుగా జీతాలు లేక అర్ధాకలితో విదులకు హాజరవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పదకం ఉద్యోగులు పెన్ డౌన్ కార్యక్రమం ద్వారా నిరసన చేపట్టారు. మండల కేంద్రంలో ని ఇజియస్ సిబ్బంది ,భద్రాద్రి జిల్లా జేఏసి అద్యక్షులు వేముల సుధాకర్ రావు ఆధ్వర్యంలో ,రాష్ట వ్యాప్తంగా చేసే నిరసన కార్యక్రమంలో గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఒక్క రూపాయి లేక క్రింది స్ధాయి ఉద్యోగులు సైతం ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఫిబ్రవరి 2024లో మంత్రి సీతక్క హామీ ఇచ్చిన పే స్కేలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెన్ డౌన్ కార్యక్రమం రెండవ రోజుకు చేరుకోవడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచి పోయాయని , డిమాండ్ లు తీర్చక పోతే నిరసన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసి కోశాధికారి పట్నాయక్ ,కంప్యూటర్ ఆపరేటర్ సత్యనారాయణ ,టిఏ బాలస్వామి ఉన్నారు.

## రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**ఖమ్మం - మహా:** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని, తాలు లేకుండా, తేమ శాతం 17 కి రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. పాపటపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గ్రామ సమైక్య ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగగా, అర్ఎన్ 1504 తెలంగాణ సోనా రకం వడ్లు తీసుకువచ్చామని రైతులు సమాధానమిస్తూ, పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, తాలు పేరున 6 నుంచి 8 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కవిత

**భద్రాద్రి కొత్తగూడెం, మే 1 (మహా):** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లో టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వగృహంలో బి ఆర్ యస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.. దేశ, రాష్ట్ర ప్రగతి కోసం కష్టించి పనిచేస్తున్న శ్రమజీవులకు అండగా నిలబడి వారి సంక్షేమం కోసం హక్కుల సాధన కోసం వారి వెంట నిలబడి నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న ఆయా కార్మిక సంఘాల నాయకుల సేవలను గుర్తించి మే డే దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా టి బి జి కె యస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ని కార్మిక వర్గానికి అందిస్తున్న నిస్వార్ధ సేవకు ఆయనకు అరుదైన గౌరవం లభించింది. టి బి జి కె ఏస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సమక్షంలో టిబిజికెఏస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ




కల్వకుంట్ల కవిత శాలువ కప్పి ఘనంగా సత్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. పెట్టుబడి దారి శ్రమ దోపిడీ నుంచి కార్మిక వర్గాన్ని కాపాడాలని మే డే స్పూర్తితో పోరాట వారసత్వం కొనసాగిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చినట్టు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన క్రీడా వసతుల ఏర్పాటు

**ఖమ్మం - మహా:** ప్రభుత్వరంగ విద్యా సంస్ధలలో అవసరమైన క్రీడా వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివి. పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్ధులకు నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ కేంద్రం ను సందర్శించారు. పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని, క్యాంప్ లో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్ధులను పరిచయం చేసుకొని కలెక్టర్ వారితో కాసేపు సరదగా పుట్ బాల్ క్రీడ అడి స్పూర్తినిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఓటమి అంచు వరకు వెళ్లి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే చివరికి విజయం సాధించవచ్చునే స్పూర్తి మనకు క్రీడలు ఇస్తాయని అన్నారు. పుట్ బాల్ ఆట మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్పూర్తిని చాటుతుందని జట్టులో ఐక్యతను పెంచుతాయని తెలిపారు. విద్యార్ధులు



ఎండ తీవ్రతను బట్టి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం సేవించాలని సూచించారు. విద్యార్ధులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అక్కడ కూర్చొని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చామని, గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్, క్రీడా సామాగ్రి ఏర్పాటు చేశామని అన్నారు. పూర్తిస్ధాయిలో గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల పది రోజులలోపు మెదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా ఎగిరిన ఎర్ర జెండా

**కారేపల్లి, మహా:** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను కార్మిక, కర్షకులు గురువారం కారేపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు.. కారేపల్లి లో సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో కారేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్‌లోని పార్టీ కార్యాలయాలు, విశ్వనాధపల్లి, బక్కలతండా, ఉసిరికాయలపల్లి, చీమలపాడు, బాజుమల్లాయిగూడెం, పాటిమీదిగుంపు, మాధారం, గుంపెళ్ళగూడెం, మొట్లగూడెం, మాణిక్యారం, ఎర్రబోడు, గాదెపాడు, ఒడ్డుగూడెం,గాంధీనగర్, రేలకాయల పల్లి, చర్లపల్లి , మడెంపల్లి, బోడుతండా, చింతలతండా, తవిసీబోడు, గుడితండా గ్రామాల్లో మేడే సంధర్భంగా ప్రధాన కూడళ్లలో ఎర్రని తోరణాలతో అలకరించి ఎర్రజెండాను ఎగరవేసి ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. పాటిమీదిగుంపులో ర్యాలీ, నిర్వహించగా బాజుమల్లాయిగూడెంలో మోటర్ సైకిల్ ర్యాలీ జరిపారు. ఈసందర్భంగా జరిగిన సభల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ మాట్లాడారు. సీపీఐ(ఎం) నాయకులు కరపటి సీతారాములు, కల్తి రామచంద్రయ్య,



ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, బందేలి, కె.ఉమావతి, ఇల్లంగి పిచ్చయ్య, పండగ కొండయ్య, కేసగాని ఉపేందర్, దాసరి మల్లయ్య, రేగళ్ల మంగయ్య, కుర్సం శ్రీను, బోజెడ్ల గోవిందరావు, ఎస్‌కె.సైదులు, ఇమ్మడి నర్సయ్య, సురభి కొండలు, వల్లభినేని మురళి, పాపినేని నాగేశ్వరరావు, భూక్యా లక్ష్మన్, ఇస్మాయిల్, కేసగాని రాంమూర్తి, ఈసం సలీం, ఎజ్జు రత్నం, దారావత్ వినోద్, తేజావత్ చందర్, ఎరిపోతు భద్రయ్య, మన్నెం బ్రహ్మాయ్య, శేరు లలితమ్మ, పోతురాజు చందర్‌రావు, పుల్లయ్య, యనమగండ్ల రవిబాబు, కొండల్‌రావు, శోభన్ తదితరులు పాల్గొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ మాధారం డోలమైట్ మైన్స్‌లో సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో వేరువేరుగా మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. యూనియన్ కార్యాలయాల వద్ద, మైన్స్ ప్రధాన గేటు వద్ద యూనియన్ జెండాలను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు నాయకులు జి.నర్సింహారావు, గుర్రం వెంకటేశ్వర్లు, శ్యామ్‌లాల్, బాదావత్‌కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు కొల్లి వీరయ్య, వీరు, ఐఎన్‌టీయుసీ నాయకులు డీ.శ్రీరాములు, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## భీభత్సం సృష్టించిన ఈదురు గాలులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో బుధవారం రాత్రి వీచిన ఈదురు భీభత్సన్ని సృష్టించారు. ఈదురు గాలులతో పెద్ద చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీంతో విద్యుత్, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. గిద్దవారిగూడెంలో పెద్ద చెట్లు విరిగాయి. రెండు విద్యుత్ స్తంబాలు నెలకొరిగాయి. కారేపల్లి క్రాస్ రోడ్‌లో భూక్యా శంకర్ కు చెందిన ఐదెకరాల బొప్పాయితోట ఈదురు గాలులలు నెలకొరిగింది. చేతికి వస్తున్న దశలో తోట ధ్వంసం కావటంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. తనకు రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కారేపల్లి%-%కారేపల్లి క్రాస్ ప్రధాన రహదారివెంట చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ తీవ్రంగా శ్రమించి వాటిని తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్దించారు. విశ్వనాధపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సంపత్‌కుమార్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో పూర్తి రక్షణ చర్యలు చేపట్టటంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదు.



## మేడే జెండాను ఆవిష్కరించిన పడిశాల

**కూసుమంచి, మే 1 మహా:** వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ న ప్రభుత్వాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తదితర కార్మిక లు పిలుపునిచ్చారు.ప్రపంచ కార్మికుల దినోత్సవం 139 పురస్కరించుకొని భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడేను పురస్కరించుకొని అధ్యక్షుడు పడిశాల శేషయ్య జెండాను ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..గురువారం 139వ మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్న అనేక ప్రభుత్వాలు వారి శ్రమకు తగ్గిన జీతాలు వారికి అందటం లేదు శ్రమనుదోచుకుంటున్న పరిస్థితి కనిపిస్తుంది.ఈరోజున కార్మికులకు మాటలతో కచ్చపుచ్చో మాటలతో బానిస విధానాలకు వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కోసం మరియు కార్మికుల హక్కుల కోసం చికాగో నగరంలో జరిగిన అసువులు బాసిన కార్మికుల రక్తం నుండి ఏర్పడినదే ఈ ఎర్రజెండా అని వారు గుర్తు చేశారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను గురించి మళ్లీ కార్పొరేట్లకు ఖర్జనాళాల్లో కార్మికులను బానిసలు చేసే ప్రయత్నాలు ఉమ్మరం చేస్తుందని ఈనాడు కార్మికుల అతను హక్కుల కోసం ఓ పోరాటాక్కుల సాధన కోసం మరో పోరాటం చేయాల్సిన దుస్థితి ఉన్నదని మరోవైపు కార్మికులను కులం పేరుతో మతం పేరుతో ఐక్యం కాకుండా విడదీసే ప్రయత్నాలు పాలకవర్గాలు చేస్తున్నాయని వీటన్నిటిని గుర్తించుకొని ఎప్పటికప్పుడు ఈ గూటిలో రాజకీయాలకు బలికాకుండా మన భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం మన హక్కుల సాధన కోసం కార్మిక వర్గాలు ఐక్య ఉద్యమాలకు రాజలేని పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పడిశాల శేషయ్య కార్మికులు పాల్గొనరు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎడిఎ



**దమ్మపేట ,మే 1 మహా :** మండల పరిదిలోని వ్యవసాయ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అశ్వారావుపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రవికుమార్ గురువారం పరిశీలించారు. రైతులు వరి పంటను సకాలంలో కోత కోయాలన్నారు. ధాన్యంలో తేమ శాతం 17 వచ్చేంతవరకు ఆరబెట్టాలని ,తర్వాత ప్యాడీ క్లీనర్ ల ద్వారా తూర్పార పట్టి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని సూచించారు. వరి పంట లు వేసిన రైతులు మీ ఏఇఓ ను సంప్రదించి ,వరి టోకెన్ వ్రాయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శీలం చంద్రశేఖర్ రెడ్డి , ఏఇవో వినోద్ ,అనుబాబు ,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా 139వ మేడే

**దమ్మపేట ,మే1 మహా :** మండలంలో ప్రతి గ్రామంలో కార్మికులు ,కర్షకులు ,వివిద సంఘాల నాయ కులు ,స్వచ్ఛంద సంఘాల కార్మికు లు మే డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించు కున్నారు. మండల కేంద్రంలో సిపిఐ అనుబంధ సంస్థలు ,ఏఐటీయూసీ ,ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ముందుగా అమరజీవి యార్లగడ్డ భాస్కరరావు విగ్రహానికి పూల దండలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏఐటీయూసీ జెండావిష్కరణ చేశారు. అనంతరం మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ మాట్లాడుతూ మేడే ఆవిర్భావం గురించి వివరించారు. 1886 లో చికాగో దేశంలో కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాట ఫలితమే మేడే అన్నారు. ఆనాడు 18 గంటల వెట్టిచాకిరి నుండి విముక్తి పొంది 8గంటల పని సమయం కోసం చికాగో దేశం లోని హే మార్కెట్ లో ఉద్బవించిన పోరాటమే మేడే అని తెలిపారు. ఎందరో కార్మికుల ను పోలీసులు కాల్పులు జరిపితే ఆ ఎర్రటి రక్తం లో తడిసిన దుస్తులనే జెండాలు గా మార్చి కార్మిక లినోత్సవాన్ని మేడే గా ప్రకటించారు. దీనికి మద్దతుగా అన్ని ప్రపంచ దేశాలు నిల వడంతో నాటి నుండి ప్రపంచ కార్మిక దినోత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో వి విద సంఘాల కార్మికుల పాల్గొన్నారు.





## ప్రతీ చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**కూసుమంచి, మే 1, మహా:** కూసుమంచి మండలం చేగొమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసీఎస్ )ఆధ్వర్యంలో... ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో కల్లాలో ఉన్న మొత్తం వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంచార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీ భరోసా కల్పించారు. గురువారం ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ 17 శాతం లోపు తేమ కలిగి,తాలు, చెత్త చెదారం లేకుండా వ్యవసాయ శాఖ అందజేసిన జల్లెడ యంత్రాలతో తూర్పరపట్టి ప్రభుత్వం ప్రకటించిన నాణ్యత ప్రమాణలకు అనుగుణంగా ఉండే విధంగా చూడాలని, తేమ శాతం 17 మించకుండా చూడాలని కోరారు. వాతావరణంలో మార్పు వచ్చి అక్కడక్కడా వర్షం పడే సూచనలు కన్పిస్తున్నాయని, దాన్యం రాసులు తడవకుండా రైతులకు అవసరం మేరా టార్పాలిన్ లు అందజేయటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ప్రభుత్వ నింబందనల ప్రకారం ధాన్యం రైతులు సిద్ధం చేసిన 18 గంటల్లో కాంటాలు పెట్టి మిల్లర్లకు తరలించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు.చేగొమ్మ సొసైటీ సిబ్బంది రైతులకు అన్ని రకాల సహాయ సహకారం అందజేయటానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సావదానంగా సమాదానం ఇచ్చారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో రామకృష్ణ, సొసైటీ చైర్మన్ బడ్డెటి శ్రీను,నెలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కొండపర్తి సురేష్, చెగోమ్మ మాజీ ఉపసర్పంచ్ బత్తుల నాగేశ్వరరావు, రైతు నాయకులు నర్ర కోటయ్య, మదినేని మోహన్ రావు, వెంకన్న,మల్లి బోయిన లింగయ్య,కేశ్వాపురం గ్రామస్థులు పోటు లెనిన్ పాల్గొన్నారు..

